సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అనురాధ, హాజరైన పోలీస్ సిబ్బంది

మహిళల రక్షణపై ఫోకస్ పెట్టాలి

సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్10: షీ టీమ్, భరోసా సెంటర్, సిబ్బందికి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై కమిషనర్ కార్యాలయంలో మంగళవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పిల్లలు, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, హాట్ స్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, వినాయక మండపాలపై ఉదయం, సాయంత్రం ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. షీ టీమ్, భరోసా సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి పిల్లలకు, మహిళలకు రక్షణ ఇవ్వాలని సూ చించారు. ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

వాట్సాప్ మెసేజ్‌పై మున్సిపల్ కమిషనర్ స్పందన

పట్టణంలో పర్యటించి రోడ్డపై నిలిచిన నీటిని పరిశీలిస్తున్న కమిషనర్

సిద్దిపేట,సెప్టెంబర్ 10 : సిద్దిపేట మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ వేగంగా స్పందిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని హరీశ్‌రావునగర్‌లో గల మహిళ తమ ఇంటి వద్దకు చెత్త సేకరణ వాహనం రావడంలేదని పెట్టిన వాట్సాప్ పోస్ట్‌కు స్పందించిన కమిషనర్ అశ్రిత్ కుమార్ హరీశ్‌రావునగర్‌లో ఇంటికి వెళ్లి సమస్యను ఆడిగితెలుసుకొని వెంటనే పారిశుధ్య సిబ్బందిని పిలిచి చెత్తను తీసుకెళ్లాని ఆదేశించారు. 16వ వార్డులో పర్యటించగా, కౌన్సిలర్ వార్డులో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పలు కాలనీల్లో సీసీ రోడ్లు వేయించాలని కోరారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద రోడ్డుపైన ఉన్న గుంతలను గమనించి వెంటనే మట్టి డస్ట్‌ను వేయించాలని కోరారు. రేణుకానగర్ రోడ్డు నెంబర్ 2 వద్ద కల్వర్టు నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం

సిద్దిపేట,సెప్టెంబర్10 : సిద్దిపేటను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాయలంలో హోటల్ నిర్వాహకులు, ఫంక్షన్ హాల్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హోటళ్లలో ప్లాస్టిక్ వస్తువులకు బదులు స్టీల్ పాత్రలను వాడాలని సూచించారు. సిద్దిపేట స్టీల్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 10 : రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగులు చేసి అమ్ముతున్న నిందితులను సిద్దిపేట టాస్క్ ఫోర్స్, టూటౌన్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో శ్రీనివాస్ అనే వ్యాపారి రేషన్ బియ్యం తక్కువ ధరకు కోనుగులు చేస్తూ ఇతర ప్రాంతాలను అక్రమంగా తరలిస్తున్నాడని సమాచారం అందుకున్నారు. ఈ మేరకు టాస్క్ ఫోర్స్,పోలీస్ సిబ్బందితో కలిసి శ్రీనివాస్ షాప్‌లో తనిఖీలను నిర్వహించామని వివరించారు. అతడి వద్ద నుంచి 55 క్వింటాల బియ్యాన్ని, విక్రయించగా వచ్చిన రూ. 15, 980 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. బియ్యం అమ్ముతున్న శ్రీనివాస్, ఆటో డ్రైవర్లు కోదండరామ్, అశోక్, సంజీవ్‌లను అదుపులోకి తీసుకొని నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.

రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

చికిత్స పొందుతూ విషమించి రైతు మృతి

దుబ్బాక,సెప్టెంబర్10 : అస్తి పంపకాల తగాదాలో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడి, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మంగళవారం ఈ ఘటన వివరాలను దుబ్బాక పోలీసులు తెలిపారు. మండలంలోని పెద్దగుండవెల్లికి చెందిన గంట వెంకయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. వెంకయ్యకు 6 ఎకరా లు వ్యవసాయ భూమి ఉంది. పెద్ద కొడుకు బాలయ్య భార్యతో కలిసి వేరుగా ఉంటున్నాడు. వ్యవసాయ భూమికి సంబంధించిన విషయంలో బాలయ్యకు రావాల్సిన వాటా 3 ఎకరాలు తన పేరిటా చేయాలని తండ్రి వెంకయ్యతో పలుమార్లు గొడవలు జరిగాయి. ఈ నెల 3న మరోసారి బాలయ్య తన పేరిటా 3 ఎకరాలు భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని తండ్రి వెంకయ్యతో మరోసారి గొడవ పడ్డాడు. ఈ విషయంలో వారిద్దరి మధ్య మాటమాట పెరిగింది. ఆవేశంలో ఉన్న బాలయ్య ఇంట్లోకి వెళ్లి గడ్డి మందు గుళికలను మింగాడు. ఇది గమనించిన స్థానికులు 108 అంబులెన్సు లో సిద్దిపేట జిల్లా దవాఖానకు తరలించా రు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంగరాజు తెలిపారు.

అధిక సాంద్రత పత్తి పంటల పరిశీలన

కుకునూరుపల్లిలో అధిక సాంద్రత పత్తి పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 10 : కుకునూరుపల్లి మండల కేంద్రంలో రైతులు అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పంటలను మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం, తునికి కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ దత్తాత్రేయ నల్కార్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ప్రతాప్‌రెడ్డి మండల వ్యవసాయాధికారి గోవిందరాజు, ఈఏవోలు ప్రియాంక, శ్రీహరిలతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మొక్కలు చనిపోయే ప్రమాదం ఉందని, నీరు నిల్వ ఉండకుండా కాల్వలు తీసి నీరును బయటకు పంపాలని సూచించారు.

'మక్క' పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 10 : ధూళిమిట్ట మండలంలోని కూటిగల్‌లో మక్క పంట దిగుబడిపై కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న గ్రామ రైతు కొమ్మరాజుల రమేశ్ మక్క పంటను మంగళవారం తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు సీహెచ్ పల్లవి, జక్కుల విజయ్ పరిశీలించారు. ధూళిమిట్ట మండల వ్యవసాయ శాఖ అధికారి అఫ్రోజ్, ఏఈవో అనూష, రాధిక తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో..

రాయపోల్, సెప్టెంబర్ 10 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాల్లో పంటలను మండల వ్యవసాధికారి సురేశ్, ఏఈవో ప్రవీణ్‌తో కలిసి మంగళవారం రామారం గ్రామంలోని పలువురు రైతులు వేసిన పత్తి పంటలను పరిశీలించారు. అధిక మొత్తంలో ఎరువులు చల్లవద్దని, మోతాదుగా చల్లుకోవాలని ఎరువుల అధికంగా వాడకుడదని పేర్కొన్నారు.

పంటలను పరిశీలించి ఏవో సత్యన్వేష్

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి), సెప్టెంబర్ 10 : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు వరి పంటలో మురుగు నీటిని లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్బర్‌పేట-భూంపల్లి మండల ఏవో సత్యన్వేష్ అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ఖాజీపూర్‌లో పంటలను పరిశీలించారు. రైతులు పంజాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గజ్వేల్ : ప్రజ్ఞాపూర్‌లో నివాళులర్పిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్, సీపీఎం నాయకులు

అక్కన్నపేట: మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న రజక సంఘం రాష్ట్ర నాయకుడు జంగపల్లి అయిలయ్య

సిద్దిపేట కలెక్టరేట్ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్‌లో నివాళులర్పిస్తున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గౌరిగారి పరశురాములు

కొండపాక(కుకునూరుపల్లి) : దుద్దెడ చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజకసంఘం నాయకులు

ఐలమ్మ ధైర్యశాలి

తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ పోరాట యోధురాలని, దోపిడిదారులు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి, బడుగు, బలహీన పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన ధీర వనిత అని పలువురు కొనియాడారు. మంగళ వారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నేతలు ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

-సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, సెప్టెంబర్ 10

మిరుదొడ్డి: వీరారెడ్డిపల్లిలో చాకలి ఐలమ్మ చిత్ర పటం వద్ద నినాదాలు చేస్తున్న మాజీ ఎంపీటీసీ బాలమల్లేశం గౌడ్

కొమురవెల్లి : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట) : మద్దూరులో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రజితావెంకట్, నాయకులు

సిద్దిపేట : విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు

కోహడలో నివాళులర్పిస్తున్న నాయకులు

సిద్దిపేట కమాన్ : సిద్దిపేట పట్టణంలో నివాళుర్పిస్తున్న లాండ్రీషాప్ అండ్ డ్రైక్లీనింగ్ షాప్ అసోసియేషన్ సభ్యులు

శౌర్యయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

చేర్యాల, సెప్టెంబర్ 10 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 14న ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే శౌర్యయాత్ర, సంస్మరణ సభ, బైక్ ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు మాట్లాడుతూ నాటి పోరా ట చరిత్రను వక్రీకరించే నేటి పాలకులకు బుద్ధి చెప్పే విదంగా సాగే శౌర్యయాత్ర సభను జయప్రదం చేయాలన్నారు. నాయకులు అరుణ్ కుమార్, శ్రీనివాస్, దర్శనం రమేశ్, రాళ్లబండి భాస్కర్, మల్లేశం, పండుగ యా దగిరి, బ్రహ్మయ్య, రమ ఉన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు అందని 'కోడిగుడ్డు'

పట్టించుకొని ఐసీడీఎస్ అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్10 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లను సరఫరా చేస్తుంది. అయితే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుంది. పూర్తి వివరాలలోకి వెళ్లితే ..ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు గతవారం రోజులుగా కోడిగుడ్లు అందడం లేదు. కాంట్రాక్టర్ కోడి గుడ్లను సరఫరా చేయకపోవడంతో అంగన్‌వాడీ టీచర్లు పిల్లలకు కోడిగుడ్లను అందించలేకపోతున్నారు. ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు భావిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే కోడిగుడ్లను సరఫరా చేయాలని మంగళవారం గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సమస్యలు వచ్చినప్పుడు పోరాడి సాధించుకోవాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 10 : సమస్యలు వచ్చినప్పుడు మానసికక్షోభకు గురై ఆత్మహత్యలకు పాల్పడకుండా పోరాడి సాధించుకోవాలని సిద్దిపేట ఏసీపీ మధు మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ దవాఖాన వైద్యులు ఆత్మహత్యల నివారణపై అవగహన చేపట్టారు. అంతకు ముందు పట్టణంలో ప్రభుత్వ దవాఖాన నుంచి పాత బస్టాండ్ వరకు ప్లాష్‌మబ్ నిర్వహించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 10 : మండల పరిధిలోని సురభి మెడికల్ కళాశాలలో మంగళవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా కళాశాల వైద్యులు అవగాహన కల్పించారు. కళాశాల డీన్ రఫీ, వైద్యులు దేవిక, శివరామచారి, హెచ్ వోడీ కరుణాకర్, ఆర్ఎంవో జలపతి నాయక్, పీఆర్‌వో పరశురాములు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 10 : గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రొగ్రేసివ్ పేరెంట్స్ లీగ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్ల శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి విద్యార్థుల తల్లిదండ్రులు సైతం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్తా, వైస్ ప్రిన్సిపాల్ ప్రియదర్శిని, పీపీఎల్ స్టేట్ కోఆర్డినేటర్ జనార్దన్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లీగ్ సభ్యులు

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 10 : పేకాట స్థావరంపై పోలీసులు రైడ్ చేసి 10 మంది పేకాట రాయుళ్లను మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సర్కిల్ పరిధిలో రంగీలా దాబా చౌరస్తాలో లారీ అసోసియేషన్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడిచేశామన్నారు. రూ.8. 365 నగదు,11 ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకున్నామని తెలిపారు.

మోసగించిన వ్యక్తికి రిమాండ్

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 10 : తప్పుడు భూ పత్రాలను సృష్టించి పలువురిని మోసగించిన వ్యక్తిని సిద్దిపేట టూటౌన్ పోలీసులు మంగళవారం రిమాండ్‌కు తరలించారు. సీఐ ఉపేందర్ వివరాల ప్రకారం .. లింగారెడ్డిపల్లికి గ్రామానికి చెందిన రమేశ్ రెడ్డి గతంలో అమ్ముకున్న భూమిపై తప్పుడు పత్రాలను సృష్టించి పలువురిని నమ్మించి పెద్ద మొత్తంలో డబ్బులను తీసుకొని స్థలాన్ని విక్రయించాడు. రమేశ్‌రెడ్డి చేస్తున్న మోసాన్ని గ్రహించిన బ్రహ్మం అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడని తెలిపారు. విచారణ జరిపి రమేశ్ రెడ్డిని అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు.

స్వచ్ఛతలో హుస్నాబాద్‌ను ప్రథమస్థానంలో నిలపాలి

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 10: స్వచ్ఛతలో హుస్నాబాద్ పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవపై ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వనమహోత్సవం సూపర్‌వైజర్ జాలిగాం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

సిద్దిపేట, సెప్టెంబర్ 10 : రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సిద్దిపేట జిల్లా నుంచి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎంపిక పోటీలు నిర్వహించినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నైతి కైలాసం తెలిపారు. మంగళవారం పట్టణంలోని సెయింట్ పాల్స్ స్కూల్లో జరిగిన జూనియర్ విభాగం పోటీల్లో బాలబాలికలను ఏంపిక చేశామన్నారు. ఈ పోటీల్లో 80 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో బాలికల విభాగంలో 16 మందిని, బాలుర విభాగంలో 16 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 21 నుంచి 23 వరకు సిరిసిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మేరీ, సీఈటీలు వెంకటేశ్వర్లు, సతీశ్, రాజ్ కుమార్, మహేశ్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 10 : మద్దూరు మండల కేంద్రంలోని చిన్నవాగుపై ఉన్న కల్వర్టు దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని, కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం దెబ్బతిన్న కల్వర్టును సీపీఎం నాయకులు పరిశీలించి, నిరసన తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి దెబ్బతిన్న కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

మాభూమి మాకు ఇవ్వాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 10 : పట్టా భూమిని కబ్జా చేశారని ఆరోపిస్తూ దళిత మహిళలు మంగళవారం మిరుదొడ్డి టౌన్‌లో ఆందోళనకు దిగారు. మాభూమిలో వేసిన రేకుల షెడ్డును తొలిగించాలని డిమాండ్ చేస్తూ, షెడ్డును గడ్డపాలరతో తొలిగించడానికి ప్రయత్నం చేశారు. దీంతో మిరుదొడ్డి పోలీసులకు దళిత మహిళల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా బాధితురాలు చిన్నగల్ల భూదవ్వ మాట్లాడుతూ మా పేరున ఉన్న పట్టా భూమిలో గ్రామానికి చెందిన భూమా గౌడ్ అనే వ్యక్తి రేకుల షెడ్డు నిర్మించి ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. కోర్టు ఆర్డర్‌ను లెక్క చేయకుండా నిర్మాణం చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు మిరుదొడ్డి ఎస్సై పరుశరాములు సర్ది చెప్పడంతో ఆందోళన సద్దు మనిగింది. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు సిద్దిపేట సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బెజ్జంకి, సెప్టెంబర్ 10 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ సూచించారు. పారిశుధ్య పనులపై మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉండలని తెలిపారు. ఈ సమీక్షలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ

ఆలయంలో సౌకర్యాల కల్పనకు కృషి

వర్గల్, సెప్టెంబర్10 : వర్గల్ శ్రీవిద్యాసరస్వతీమాత ఆలయ పరిధిలో చేపడుతున్న ఉప దేవాలయాల్లో సౌకర్యాల కల్పనలలో మరింత చొరవ చూపాలని కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతీ స్వామి తెలిపారు. మంగళవారం చాతుర్మాసదీక్ష లో భాగంగా వర్గల్ సరస్వతీమాతను దర్శించుకున్నారు. అనంతరం కంచిస్వామికి స్వర్ణకిరిటీ ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి నాధశర్మతోపాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంచిస్వామికి స్వర్ణకిరిటీ ప్రతిమను అందజేస్తున్న కమిటీస భ్యులు

ఖోఖో పోటీలకు తీగుల్ విద్యార్థులు

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 10 : మండలంలోని తీగుల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈనెల 9న తూప్రాన్‌లోని ఆర్నాల్డ్ హైస్కూల్ జరిగి నటువంటి ఖోఖో పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ తెలిపారు. ఈనెల 13, 14,15 తేదీల్లో ఖమ్మం జిల్లా కల్లూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు.

అభయ యాప్‌తో మహిళలకు రక్షణ

గజ్వేల్/సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 10 : ప్రభుత్వం ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణకు తీసుకొచ్చిన అభయ యాప్ వారి భద్రతకు భరోసా కల్పిస్తుందని సీఐ సైదా అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. సిద్దిపేట మోడల్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు, స్థానికులకు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు.

సన్మానం..

చేర్యాల, సెప్టెంబర్ 10 : మండలంలోని ఆకునూరు గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించే కర్రోళ్ల విజయ్ కుమార్ ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కిరణ్, మహేశ్ పాఠశాలలో సన్మానించారు.

దేశానికి ప్రాతినిధ్యం వహించాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 10 : క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చాటి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని మండలంలోని రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ అన్నారు. మంగళవారం తాను చదుకున్న ఐనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విదార్థులకు వాలీబాల్ పోల్స్ తదితర సామగ్రి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీఈటీ నర్సింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలి

గజ్వేల్, సెప్టెంబర్ 10: ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ బదిలీల్లో స్థానచలనం పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్జీటీయూ జిల్లా నాయకుడు శ్రీధర్ రెడ్డి కోరారు. మంగళవారం టీఎస్జీవో భవనంలో గజ్వేల్ మండల నూతన అధ్యక్షుడిగా రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా సురేశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులు ఆనంద్, బాబు, సుధాకర్, పద్మ, రజిత, శ్వేత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నటేశ్వరశర్మ మృతి సాహితీలోకానికి తీరనిలోటు

వర్గల్,సెప్టెంబర్10: ప్రముఖ సాహితీవేత్త ప్రతిష్ఠాత్మక దాశరథి కృష్ణమాచార్యుల అవార్డు గ్రహీత డాక్టర్ ఆయాచితం నటేశ్వరశర్మ మృతి తెలుగుసాహితీలోకానికి తీరని లోటని వర్గల్ సరస్వతీమాత ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ యాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాతి తెలిపారు. మంగళవారం నటేశ్వరశర్మ మృతిపై సంతాపక సూచకంగా ఆలయ కమిటీ సభ్యులు మౌ నం పాటించి, నివాళులర్పించారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 10 : నటేశ్వరశర్మ మృతి ధార్మిక, సాహిత్య లోకానికి తీరని లోటని మర్పడగ క్షేత్ర నిర్వాహకులు విశ్రాంత అసోసియ